జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

సోమవారం | 17 | మార్చి | 2025 ◆ పేజీలు : 7



## పెద్దాపూర్ మల్లన్న స్వామి బోనాల జాతర

- భక్తులు కోరిన కోరికలు తీర్చే పెద్దాపూర్ మల్లన్న స్వామి జాతర
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు.



**జగిత్యాల బ్యూరో, మార్చి 16, ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లాలోని మెటుపల్లి మం. పెద్దాపూర్ గ్రామంలో సుమారు 1971 సంవత్సరంలో కొలువైన మల్లన్న స్వామి జాతర ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతరగా భక్తులు అభివర్ణించారు., భక్తుల కోరిన కోరికలు తీర్చి కొంగు బంగారంగా విరాజిల్లుతున్న మల్లన్న స్వామి జాతరకు సుమారు రెండు నుండి మూడు లక్షల వరకు భక్తులు వివిధ రాష్ట్రాల నుండే

మిగతా 2లో...



# నిరుపేదలకు ఉచిత... కార్పొరేట్ వైద్య సేవలు

- క్యాంపుల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయం
- ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.

**సుల్తానాబాద్, మార్చి 16 ( ప్రజా జ్యోతి ):** నిరుపేదలకు ఉచిత కార్పొరేట్ వైద్య సేవలను అందించి పేద ప్రజల క్షేమాన్ని కోరడం అభినందనీయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జె ఎస్ ఆర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో సుమన్ గ్యాస్ట్రో లివర్ అండ్ కిడ్నీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కరీంనగర్ వైద్య బృందం డాక్టర్ లు రాజేందర్ రెడ్డి నరెడ్ల దివ్య రెడ్డి బద్దం, ల సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన పెద్దపల్లి ఎమ్మెల్యే శిబిరాన్ని ప్రారంభించిన

మిగతా 2లో...



## కామ దాహానికి... పసికందు బలి!

పుట్టిన శిశువును ఖననం చేసిన బందువులు

పోస్టుమార్టం చేసి శాంపిల్స్ సేకరించిన వైద్య బృందం.

**ఎల్లారెడ్డి పేట, మార్చి 16, (ప్రజాజ్యోతి ):** మాయమాటలతో నమ్మించి పెండ్లి చేసుకుంటానని నమ్మబలికి శారీరకంగా తన కోరికను తీర్చుకొని తీరా ఆ యువతిని పెళ్లి చేసుకోనని తెగేసి చెప్పాడు ఓ యువకుడు. తాను మోసపోయానని భావించిన యువతి రోజురోజుకు తన శరీరంలో మార్పులు ప్రారంభమయ్యాయి. అది గమనించిన సమీప బంధువులు యువతికి వైద్య పరీక్షలు నిర్వహించగా గర్భవతి అని తెలిసింది. ఆ యువతిని గర్భవతి చేసిన యువకుడిని నిలదీయడంతో ఆ యువతిని పెండ్లి చేసుకోనని చేతులెత్తేశాడు. తప్పనిసరి పరిస్థితుల్లో చేసేదేమీ లేక యువతి ఎల్లారెడ్డి పేట పోలీసులను ఆశ్రయించింది. దీంతో యువతి పిర్యాదు మేరకు పోలీసులు యువకుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన

మిగతా 2లో...

## బంగ్లాదేశ్ టూ ఎల్లారెడ్డిపేట

- వెన్నుపూస సర్జరీ కోసం బంగ్లాదేశ్ నుండి ఎల్లారెడ్డిపేట అశ్విని హాస్పిటల్ కు.

**ఎల్లారెడ్డి పేట, మార్చ్ 16 (ప్రజాజ్యోతి):** ప్రజలు మెరుగైన వైద్యం కోసం ఎంతదూరం వెళ్లడానికైనా సిద్ధంగా ఉన్న నేటి తరుణంలో, దేశం కానీ దేశం నుండి ఎల్లారెడ్డి పేట మండల కేంద్రానికి వచ్చి వెన్నుపూస సర్జరీ చేసుకొని సురక్షితంగా బంగ్లాదేశ్ కు ప్రయాణమయ్యాడు. వివరాల్లోకి వెళితే బంగ్లాదేశ్ దేశంలో సరైన వైద్యసదుపాయాలు లేక ఎండి సలాం చాలా రోజుల నుండి వెన్నుపూసకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న తరుణంలో హైదరాబాదులో ఉంటున్న తన ఫ్రెండ్ డాక్టర్ హసన్ ద్వారా ఎల్లారెడ్డి పేట అశ్విని హాస్పిటల్ లో హైదరాబాద్ తరహాలో అతితక్కువ ఖర్చులోనే మెరుగైన వైద్యం చేస్తారని తన మిత్రుడు డాక్టర్ హసన్ ద్వారా తెలుసుకొని 20 రోజుల క్రితం ఎల్లారెడ్డి పేట అశ్విని ఆసుపత్రిలో చేరగా, అతనికి వెన్నుపూసకు సంబంధించినటువంటి

మిగతా 2లో...



## క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.

**హుజురాబాద్ రూరల్, మార్చి 16 (ప్రజా జ్యోతి ):** క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సీనియర్ హాకీ క్రీడాకారుడు మోటపోతుల రమేష్ స్మారక తెలంగాణ రాష్ట్ర 8 వ సీనియర్స్ అంతర్ జిల్లా హాకీ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ అంటేనే హాకీ అని, ఈ క్రీడా మైదానం నుండి ఎంతో మంది రాజకీయ నాయకులు బయటికి వచ్చారని అన్నారు. హుజురాబాద్ లో ఎన్నో హాకీ టోర్నమెంట్స్ నిర్వహించారని, హుజురాబాద్ నుండి ఎంతో మంది క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించారని అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని, అప్పుడే విజయం, అపజయం

మిగతా 2లో...



# బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్,జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మ దహనం

**చొప్పదండి, మార్చి 16 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కల్వకుంట్ల తారక రామారావు, జగదీశ్ రెడ్డి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల ప్రవర్తించిన తీరును నిరసిస్తూ పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ పిలుపుతో చొప్పదండి శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు చొప్పదండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు ఆధ్వర్యంలో కేటీఆర్,జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మల దహనం చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధ పదవిలో ఉన్న దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకుడు శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రవ




ర్తించిన తీరు, వారు మాట్లాడిన మాటలు వారి అహంకారనికి నిదర్శన మన్నారు. దళితుడు స్పీకర్ స్థానంలో కూర్చోవడాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు జీర్ణించుకోవడం లేదని ఇప్పటికైన వారి ప్రవర్తన మార్చుకోవాలని లేకుంటే ప్రజాక్షేత్రంలో వారికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పురం రాజేశం, మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, నాయకులు ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగయ్యగౌడ్, కొట్టె అశోక్, మునిగాల సుధాకర్ గౌడ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, మావురపు రాములు, గుర్రం రాజేందర్ రెడ్డి, పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, చిలుముల స్వప్న, గర్షకుర్తి సునీత, గోస్కుల కొమురెల్లి, వెల్మ కృష్ణారెడ్డి, నల్లాల అఖిల్, గడమల్ల గంగారాం, మారం శ్రీనివాస్ యాదవ్, కట్టెకోల లక్ష్మణ్, చాంద్ పాషా, కొట్టె చందు, రవీందర్ రెడ్డి, రజాక్, జహంగీర్, పాలూరి ప్రసాద్, లింగంపల్లి మల్లయ్య, బత్తిని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపూర్ మల్లన్న స్వామి బోనాల జాతర



(మొదటి పేజీ తరువాయి...)

కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు భారీగా రానున్న నేపథ్యంలో గట్టి ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు ప్రతిసారి ఇలాగే గ్రామ మల్లన్న స్వామికి ప్రీతి పాత్రమైన బోనంను సమర్పించుకుంటారని భక్తులన్నారు. పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ, మున్సిపల్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బందితో పరిశుభ్రత, మంచినీరు, కరెంటు భక్తులు బోనం సమర్పించుకునేందుకు వంటశాలలు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు . 80 వేల నుండి సుమారు లక్ష వరకు మాతలు బోనాలను భక్తులు స్వామివార్లకు సమర్పించుకోనున్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక శ్రద్ధ వహించినట్లు అధికారులు తెలిపారు.

## కామ దాహానికి పసికందు బలి!



(మొదటి పేజీ తరువాయి...)

ఓ యువతి తనకు పరిచయం కలిగిన యువకుడిని ప్రేమించి చనువుగా మెదిలింది. దీంతో యువకుడు యువతిని పెళ్లి చేసుకుంటానని ప్రలోభాలకు గురిచేసి యువతిని గర్భవతిని చేశాడు. తీరా తాను యువతిని పెండ్లి చేసుకోనని నిరాకరించగా చేసేదేమీలేక ఎల్లారెడ్డిపేట పోలీసులను ఆశ్రయించింది. యువకుడిపై కేసు నమోదు చేసి పోలీసులు రిమాండ్ కు తరలించారు. గర్భవతి అయిన యువతికి, ఆమె కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించి యువతి ప్రసవించగానే తమ దృష్టికి తీసుకురావాలని పోలీసులు ఆదేశించారు. కాగా ఇటీవల గర్భవతి అయిన యువతి కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఆడశిశువుకు జన్మనిచ్చింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు యువతి ఆరోగ్య పరిస్తితిపై ఆరాతీశారు. యువతి ఆడ శిశువుకు జన్మనిచ్చానని పోలీసులకు తెలిపింది. పోలీసులు జన్మించిన శిశువు గురించి కుటుంబీకులను ప్రశ్నించగా సిరిసిల్ల మానేర్ వాగులో ఖననం చేశామని చెప్పారు. దీంతో రంగప్రవేశం చేసిన ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్, మండల తహశీల్దార్ బోయిని రాంచందర్ ఖననం చేసిన మానేర్ వాగుకు వెళ్లి సిరిసిల్ల మున్సిపల్ సిబ్బందితో శిశువును బయటకు తీసి సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి శిశువు దేహంకు పోస్టుమార్టం నిర్వహించి, శరీరం నుండి పలురకాల శాంపిల్స్ సేకరించి, డిఎన్ఏ టెస్ట్ కు పంపించినట్లు సమాచారం..? మండల తహశీల్దార్ రాంచందర్ వెంట మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, మున్సిపల్ సిబ్బంది, సిరిసిల్ల ఏరియా ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఉచిత కార్పొరేట్ వైద్య సేవలు



(మొదటి పేజీ తరువాయి...)

అనంతరం మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలతో పాటు పట్టణంలో నివసించే వారికి వైద్య సేవ లు అందించాలనే సంక ల్పంతో ఉచిత మెగా వైద్య శిభిరం ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో ఉన్న ప్రజల వివిధ రకాల వ్యాధులను గుర్తించి ఉచితంగా చికిత్సలు నిర్వహించడంతో పాటు మందులు అందించడం గొప్ప సంకల్పం అన్నారు. గ్రామాలలో నివసించే వారు తమ శరీరంలో ఉన్న రుగ్మతలను గుర్తుపట్టారని తీరా సమయానికి ఆస్పత్రిలోకి వెళితే లక్షలలో ఫీజులు చెల్లించాల్సి వస్తుందని ముందుగానే ఇలాంటి శిబిరాల ద్వారా తమ రుగ్మతలను తెలుసుకొని జాగ్రత్తలు పడడం మంచి పరిణామం అన్నారు. వివిధ సందర్భాలలో ప్రజలకు వచ్చే వ్యాధులను గుర్తించకుండా కార్పొరేట్ వైద్యశాలలకు వెళ్లి ఇబ్బందులు పడుతున్నారని ముందుగానే ఇలాంటి క్యాంపుల ద్వారా తమ రుగ్మతలను తెలుసుకొని చికిత్సలు పొందాలని సూచించారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవలను ప్రజలకు అందించే విధంగా అన్ని రకాల వైద్యులను తీసుకొని వచ్చి త్వరలోనే సుల్తానాబాద్ లో ఐల రమేష్ ఆధ్వర్యంలో మెగా క్యాంపు నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆస్పత్రి వర్గాలు ఘనంగా సన్మానించారు. దాదాపు శిభిరంలో 500 మందికి, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రేవంత్, షుగర్, బీపీ, పరీక్షలు చేపట్టి రోగ నిర్ధారణ చేసి రిపోర్టును అందించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, జెఎస్ఆర్ ఆస్పత్రి వర్గాలు మహేందర్ రెడ్డి, రమణారెడ్డి, కుమార్, వేని శెట్టి రాము, రమాకాంత్, మేరీ, స్వప్న, మానస, లతోపాటు పెద్ద సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

(మొదటి పేజీ తరువాయి...)

అనే మాటలు గుర్తుకు రావని అన్నారు. జిల్లా క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లాను విజయపథంలోకి తీసుకొని వెళ్లారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు సర్దార్ రవీందర్ సింగ్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరి తోట రాజేంద్ర ప్రసాద్, హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, హుజురాబాద్ హాకీ క్లబ్ కార్యదర్శి గనిశెట్టి ఉమామహేశ్వర్, హాకీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు భూసారపు శంకర్, హాకీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సర్దార్ సురేందర్ సింగ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి సర్దార్ కళ్యాణి సింగ్, సీనియర్ క్రీడాకారులు సమ్మయ్య, రవీందర్, చింత శ్రీనివాస్, నల్ల బాలరాజ్, లక్ష్మీ నారాయణ, టి. శ్రీనివాస్, ఆరెల్లి రమేష్, సాయి కృష్ణ, బి. తిరుపతి, పిటి శ్యాం సుందర్, ప్రభాకర్, కరీంనగర్ జిల్లా జట్టు కోచ్ మాటూరి రాజేష్, మేనేజర్ మోటపోతుల వినయ్, రాజేష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



**చొప్పదండి ,మార్చి 16 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామానికీ చెందిన గోగులకొండ రాఘవాచారి (54) అప్పుల బాధతో, కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగలేక జీవితం పై విరక్తి పుట్టి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు. ఈనెల 5న పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చెయ్యగా కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తరువాత మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ హాస్పిటల్, హైదరాబాదు కి తిసుకెళ్ళారు. ఆరోగ్యం మెరుగుపడగా డిశ్చార్జ్ అయితే ఇంటికి తీసుకువచ్చారు. రెండు రోజులు బాగానే ఉన్నాడని, మల్లి ఆరోగ్యం క్షీణించగా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరిలించగా ఆదివారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతం లో రాఘవాచారి చికిత్స పొందుతూ మరణించినాడని తెలిపారు. ఇల్లు నిర్మాణం కోసం 20 లక్షల రూపాయలు అప్పు తెచ్చాడని, తనకున్న వెల్డింగ్ షాప్ కూడా సక్రమంగా నడవకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు, మనస్థాపం తో ఆత్మహత్యకు పాల్పడ్డట్లు పేర్కొన్నారు. డెడ్‌బాడీ కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ లో భద్రపరిచారని, మృతుని భార్య గోగులకొండ తార ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## బంగ్లాదేశ్ టూ ఎల్లారెడ్డిపేట

(మొదటి పేజీ తరువాయి...)

ఆపరేషన్ చేసి అతడిని మార్చ్ 15వ తేదీన హాస్పిటల్ నుండి సురక్షితంగా డిచార్జ్ చేయడం జరిగింది. హైదరాబాద్ స్థాయిలో కార్పొరేట్ వైద్యసేవలు అందిస్తున్నటువంటి అశ్విని హాస్పిటల్ యజమాన్యమైన డాక్టర్ జి. సత్యనారాయణ స్వామి మేనేజింగ్ డైరెక్టర్ జి. అభినవ్, ఎముకల వైద్యనిపుణులు డాక్టర్ సునీల్ ను ఎల్లారెడ్డిపేట మండల ప్రజలు అభినందించారు.



## రెడ్డి సంక్షేమ సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**కాల్వశ్రీరాంపూర్, మార్చి 16, ప్రజా జ్యోతి:** కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో రూపాయలు ఐదు లక్షలతో నిర్మించిన రెడ్డి సంక్షేమ సంఘం నూతన భవనాన్ని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదివారం రోజున ప్రారంభించారు ఎమ్మెల్యేను రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాలువలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాజీ జెడ్పిటిసి లంక సదయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రకాష్‌రావు మండల పరిషత్ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష మాజీ ఎంపీటీసీ బంగారు రమేష్ మాజీ సర్పంచులు మాదాసి సతీష్ దేవేందర్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లంల దేవేందర్ రాణవేన శ్రీనివాస్ ఎండి మునీర్ రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు వీరారెడ్డి సునీల్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రెడ్డి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జగదీశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేయాలి

- కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల.




**గోదావరిఖని , మార్చి 16 (ప్రజా జ్యోతి ):** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను అవమానపరిచేలా వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్,పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఆదివారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఏనాడు దళితులను గౌరవించలేదని,అధికారం కోల్పోయిన తర్వాత కూడా అదే వైఖరి కొనసాగించడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి స్పీకర్ గా ఉండడం ఆ పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు.గతంలో బిఆర్ఎస్ పార్టీ దళితులను వివిధ సందర్భాలలో అగౌరపరిచిందని గుర్తు చేశారు.ఇప్పటికైనా గులాబీ నాయకులు తమ వైఖరి మార్చుకోవాలని,జగదీశ్వర్ రెడ్డి దళితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని,లేని పక్షంలో నియోజకవర్గాలలో తిరగనీయబోమని హెచ్చరించారు.రాష్ట్రానికి నిధులు ఇవ్వడం లో కేంద్రం చిన్నచూపు చూస్తుందని, ఈ విషయంలో అన్ని పార్టీల నాయకులు కలిసి రావాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేస్తే బిజెపి గానీ టిఆర్ఎస్ నాయకులు గాని ఒక్కరు కూడా ముందుకు రాకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రానికి తీసుకొచ్చిన నిధుల విషయం పై శ్వేతపత్రం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.విలేకరుల ఈ సమావేశంలో నాయకులు కాల్వ లింగస్వామి,పెద్దల్లి ప్రకాష్,కొలిపాక సుజాత,ముస్తఫా,మాలెం మధు,సతీష్ పాల్గొన్నారు.

## చొప్పదండి సొసైటీ జనరిక్ మందులను వాడండి, 75శాతం ఖర్చు ఆదా చేసుకోండి

- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి.



**చొప్పదండి, మార్చి 16(ప్రజా జ్యోతి ):** చొప్పదండి బీట్ రోడ్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాణ్యమైన చవక ధరల జనరిక్ మందుల షాపులో ప్రజలు తమకు అవసరమైన అన్ని రకాల మందులను 75 శాతం తక్కువ ధరకు కొని లబ్ధి పొందాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. జనరిక్ మందులకు ప్రాచుర్యం కల్పించే ప్రచార ఉద్యమంలో భాగంగా చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, తాజా మాజీ ఎంపీటీసీ బత్తుల లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో జనరిక్ మందుల గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తక్కువ ధరకు మందులు అందించడానికి ప్రారంభించిన పీఎం జనరిక్ ఔషధ యోజన కార్యక్రమాన్ని చొప్పదండి సొసైటీ అందిపుచ్చుకోవడం హర్షణీయం అని అన్నారు. మండలంలోని పెద్దలు ప్రజలకు విస్తృతంగా తెలియ చేసి ప్రజలకు లబ్ధి చేకూర్చాలని ఆయన కోరారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా సేవాభావంతో ప్రజలకు మేలు చేకూర్చడానికి గ్రామీణ ప్రాంతంలో మందుల షాపు ఏర్పాటు చేయించిన సొసైటీ ఛైర్మెన్, పాలక వర్గ సభ్యులకు ముఖ్య కార్యనిర్వాణాధికారి తిరుపతి రెడ్డి చేస్తున్న ప్రయత్నాలను సంఘ సభ్యులైన రైతులు ప్రజలకు తెలియ పర్చి వారికి చవకగా ఔషధాలు అందేలా చూడాలని సింగిరెడ్డి కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ విలాసాగరం అంజయ్య, బద్దెనపల్లి రాజేందర్, సింగిల్ విండో మాజీ డైరెక్టర్లు వెల్మ బాపురెడ్డి, ఒంటెల గంగారెడ్డి, రైతులు మండల సాగర్, సామల శ్రీనివాస్, అప్పీడి రాజిరెడ్డి, కాశవేని మల్లేశం, అమనగంటి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, కేటీఆర్ దిష్టిబొమ్మ లు దగ్ధం



**జమ్మికుంట , మార్చి 16 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఏకవచనంతో, అమర్యాదగా మాట్లాడడం ఖండిస్తూ జమ్మికుంట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమనేని పరుశురామరావు ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో జగదీశ్ రెడ్డి, కేటీఆర్ యొక్క దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.. బిఆర్ఎస్ గత పది సంవత్సరాలలో దళితులకు అన్యాయం చేయడం యావత్ తెలంగాణ చూసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే దళిత స్పీకర్ ని నియమించడం జీర్ణించుకోలేని జగదీశ్వర్ రెడ్డి కేటీఆర్ లు అసెంబ్లీ సాక్షిగా అవమానించడం ,ఏకవచనతో మాట్లాడి అహంకారం దోరణిని ఖండిస్తు జగదీష్ రెడ్డి, కేటీఆర్ ని ఎమ్మెల్యే పదవి నుంచి బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం,వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదానందం, డి సిసి ప్రధాన కార్యదర్శి గూడపు సారంగపాణి,మహిళా పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక-శివకుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లాప్రధాన కార్యదర్శి పర్లపెల్లి నాగరాజు, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అక్కినపల్లి శ్యామ్,యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, అంబాల రాజ్ కుమార్, సాంబశివరెడ్డి, వాసాల రామస్వామి,వానరసి జాన్, గాజ వీర గోపాల్, రాచపల్లి శ్రీనివాస్, లింగారావు, వెంకటేష్, గోలి రవి కిరణ్ పాల్గొన్నారు..

## నేడు గోదావరిఖని నుంచి ఎర్రబెల్లి వరకు మహా పాదయాత్ర

- బిఆర్ఎస్ నాయకులు రవీందర్.



**గోదావరిఖని, మార్చి 16(ప్రజా జ్యోతి ):** గోదావరిఖని నుంచి ఎర్రబెల్లి వరకు మహా పాదయాత్ర చేపట్టినట్లు టిఆర్ఎస్ నాయకులు బొడ్డు రవీందర్ తెలిపారు.ఆదివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు.ఎండిపోతున్న గోదావరిని కాపాడుకోవాలని ఉద్దేశంతో ఈ పాదయాత్ర చేపట్టినట్లు చెప్పారు.బి ఆర్ ఎస్ హయాంలో నిండు కుండలా ఉన్న గోదావరి నది పాలకుల నిర్లక్ష్యం వల్ల ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.గోదావరి పరిరక్షణతో పాటు గోదావరి గోసను బయట ప్రపంచానికి తెలుపాలనే ఉద్దేశంతో ఈ పాదయాత్ర చేపట్టామన్నారు.సోమవారం ఉదయం ఏడు గంటలకు ప్రారంభం అవుతుందని,తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ప్రధాన చౌరస్తాలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పిస్తామని తర్వాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి గోదావరి నది నుంచి యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే,పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్,పార్టీ నాయకులు కౌశిక హరి తో పాటు పార్టీ ఇతర నాయకులు హాజరవుతారని చెప్పారు.ఆరు రోజుల పాటు కొనసాగనున్న ఈ యాత్రను అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.విలేకరుల ఈ సమావేశంలో నాయకులు వచ్చే వేణు,నూతి తిరుపతి,మెతుకు దేవరాజు,దాసరి బాలరాజు,మేడి సదానందం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఖని లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**గోదావరిఖని , మార్చి 16 (ప్రజా జ్యోతి ):** బిఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి.నిరసనగా ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో పార్టీ నాయకులు కార్యకర్తలు జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కాల్వ లింగస్వామి,కొలిపాక సుజాత, తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ దళిత బిడ్డ స్పీకర్ గా ఉండటం జీర్ణించుకోలేక పోతున్నారని, దళిత, బడుగు బలహీన వర్గాల హక్కులను కాపాడటం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని చెప్పారు.ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేనిపక్షం లో శాసనసభ సభ్యత్వాన్ని శాశ్వతంగా రద్దు చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముస్తఫా,పెద్దెల్లి ప్రకాష్, కొప్పుల శంకర్,గట్ల రమేష్,ధూళికట్ట సతీష్,ఆడేపు రవి,నజీముద్దీన్,గుండేటి శంకర్, నజీమ్, గుంపుల తిరుపతి, మాలెం మధు, సాంబమూర్తి, దొంత శ్రీను,కొమ్ము వేణు,పంజా శ్రీనివాస్,గడ్డం శ్రీనివాస్,దొంతల కిరణ్,చొప్పరి శ్రీనివాస్,అల్లి శంకర్,గుమ్మడి రవి,ఇండ్ల ఓదెలు,కనుకుంట్ల అశోక్,మీసాల సతీష్,తోట లక్ష్మణ్ ,నారాయణ గౌడ్,నంది వెంకటేష్ పాల్గొన్నారు.

## ఆటో ప్రమాద బాధితులను పరామర్శించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, మార్చి 16, (ప్రజాజ్యోతి ):** సుల్తానాబాద్ నుంచి పెద్దపల్లివైపు విద్యార్థులతో వెళుతున్న ఆటో రోడ్డుపై నిలిపి ఉన్న ఓ లారీని ఢీకొన్న సంఘటనలో సుల్తానాబాద్ అల్ఫోర్స్ విద్యా సంస్థలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు స్వల్పంగా గాయపడగా ఆదివారం కరీంనగర్ పట్టణంలోని అపోలో ఆస్పత్రి మరియు ఆదిత్య హాస్పిటల్లో చికిత్స పొందుతున్నా కిషోర్, ఆదిత్యలను.. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వి నరేందర్ రెడ్డి పరామర్శించారు.ఆస్పత్రి యాజమాన్యంతో మాట్లాడి వారికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.



## బెస్ట్ అవైలబుల్ స్కూల్ నిధులు విడుదలకై ప్రతిఘటిస్తాం!

- బిఎస్ఎస్ పథకం నిర్వహిస్తున్న పాఠశాలలపై ఆర్థిక భారం
- బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జక్కనపల్లి గణేష్.



**కరీంనగర్ బ్యూరో, మార్చి 16, (ప్రజాజ్యోతి):** ప్రత్యేక వర్గాలకు చెందిన పేద విద్యార్థులకోసం రూపొందించిన బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం అమలు చేస్తున్న పాఠశాలలకు వెంటనే నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (బిఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు జక్కనపల్లి గణేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 180 పాఠశాలలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద మొత్తం 25 వేల మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ విద్యను అందిస్తున్నారన్నారు. ఈ పథకం ద్వారా అణచివేతకు గురైన వర్గాల కుటుంబాలకు చెందిన వారు, తమ కుటుంబాల్లో తొలితరం చదువుకుంటున్న వారు, ఎక్కువ మంది జోగిని వ్యవస్థకు గురైన వారి పిల్లలు, వ్యవసాయ కూలీల పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. పేద విద్యార్థులకు లబ్ధి చేకూర్చే ఇలాంటి పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. రెసిడెన్షియల్ తరహాలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు వారి పరిధికి మించిన ఆర్థిక భారం పడుతుంది అన్నారు. ఇప్పటికీ రెండు సంవత్సరాల బకాయిలు సుమారు 200 కోట్ల రూపాయలు విడుదల చేయాల్సి ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వంలో వున్న ప్రజా ప్రతినిధులు తమకు అనుకూలంగా ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ యాజమాన్యాలకు 50 కోట్ల రూపాయలు మంజూరు చేయించారన్నారు. మరికొన్ని పాఠశాలలకు ఇంకా 150 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాల్సి ఉందనీ, త్వరితగతిన మిగతా నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రతి పాఠశాలలో చదువుతున్నది ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులే కాబట్టి ఇలాంటి తారతమ్యాన్ని చూపించడం చాలా బాధాకరం అన్నారు. ఇది విద్యా వ్యవస్థకు గొడ్డలి పెట్టు లాంటిదని, విద్యావ్యవస్థలో అవాంతరాలు కలిగించకుండా పరిపాలనను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని అన్నారు.

## శ్రీరాములపల్లి గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు



**ఇల్లందకుంట, మార్చి 16 (ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ బి సి ఐ ప్రాజెక్ట్ నవ క్రాంతి ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం చేశారు.. బి సి ఐ మేనేజర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మార్చి ఏప్రిల్ మాసంలో ఉష్ణోగ్రత పెరిగే అవకాశం ఉందని చలివేంద్రం ఏర్పాటు చేశామని వాతావరణ మార్పులు రావడానికి కారణాలు చెట్లు నరికి వేయడం మితిమీరిన రసాయన ఎరువులు వేయడం, అధిక పురుగు మందులు వాడటం వల్ల వాతావరణంలో మార్పులు ఏర్పడుతున్నాయని తెలిపారు.. ముఖ్యంగా వరి పంటలు అధికంగా వేయడం వల్ల వాతావరణం లో అధికంగా మీథేన్ కార్బన్డయాక్సైడ్ నైట్రేట్ విలువలు విపరీతంగా పెరిగిపోవడం వల్ల వాతావరణం లో ఉష్ణోగ్రతలు మార్పులు జరుగుతున్నాయని అన్నారు. రైతులు వ్యవసాయంలో అధిక ఎరువులు రసాయనాలు తగ్గించాలని కోరడం కోరారు. గ్రామంలో వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు రైతు కుటుంబ సభ్యులు కూలీలు అందరూ ఏప్రిల్ మాసంలో ఎక్కువ వేడి తీవ్రత ఉండడంవల్ల వడదెబ్బ తగిలే అవకాశం ఉంటుందని కూలీలందరూ వాతావరణ అనుకూలంగా పనిలోకి వెళ్లాలని డీహైడ్రేషన్ కాకుండా నీటిని ఎక్కువ తీసుకోవాలని ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు.. గ్రామ రైతులు అందరూ చలివేంద్రం ఉపయోగించుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో బిసిఐ క్షేత్ర సహాయకుడు రావుల రాకేష్, శ్రీరాములపల్లి గ్రామ కరోబార్ తిప్పరబోయిన వీరన్న, రైతులు పాల్గొన్నారు..

# అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు మార్చడం సిగ్గుచేటు

- కేంద్ర మంత్రి బండి సంజయ్.



**కరీంనగర్ బ్యూరో, మార్చి 16, (ప్రజా జ్యోతి ):** కరీంనగర్ పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు నగునూరి రాజేందర్ ఆధ్వర్యములో అమరజీవి పొట్టి శ్రీరాములు 124 వ జయంతి కరీంనగర్ పట్టణములోని టెలిఫోన్ ఆఫీస్ చౌరస్తా లోని పొట్టి శ్రీరాములు ఐలాండ్ లో ఘనముగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొని మహనీయునికి పూల మాలతో నివాళులు అర్పించి మహనీయుని గుర్తు చేస్తూ అమరజీవి పొట్టి శ్రీరాములు గొప్ప దేశ భక్తుడు, గాందేయవాది, స్వాతంత్ర సమరయోధుడు అని, మహాత్మాగాంధీ అడుగు జాడల్లో నడిచి తెలుగు రాష్ట్ర సాధన కోసం ఏకముగా 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి చివరికి ప్రాణాత్యాగం చేసిన గొప్ప మహనీయులని తెలిపారు. అయన అడుగు జాడల్లో మన అందరం నడవాలని కోరారు.

### పేరు మార్చడం ఆపేయాలని వినతి పత్రం

తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీ రాములు పేరు మార్చడం పై చేసిన తీర్మానాన్ని వెంటనే వెనక్కి తీసుకునేలా మీ వంతు కృషి చేయాలని కరీంనగర్ పట్టణ ఆర్య వైశ్య సంఘం మరియు అన్ని ఆర్య వైశ్య సంఘాల ఆధ్వర్యం లో కేంద్ర మంత్రి బండి సంజయ్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఒక వేళ ప్రభుత్వం స్పందించి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తముగా నిరసన కార్యక్రమాలు చేపడుతామని కరీంనగర్ పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు నగునూరి రాజేందర్ తెలిపారు. ఆంధ్ర వాళ్ళ పేర్లు మార్చే దైర్యం ఉందా అని జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు కన్న కృష్ణ అన్నారు, అనంతరం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమములో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొని స్వయముగా భోజనం వడ్డించారు, ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు కన్న కృష్ణ, మాజీ అధ్యక్షులు బుస్సా శ్రీనివాస్, ఏ వి మల్లికార్జున్, పొట్టి శ్రీరాములు ఫౌండేషన్ అధ్యక్షుడు ఉప్పల రామేశం, పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది వేణు, పట్టణ సంఘం కోశాధికారి సుద్దాల వెంకటేష్, కొంజర్ల శ్రీకాంత్, జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు జీడిగే సాయి కృష్ణ, పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు తణుకు సాయి కృష్ణ, జిల్లా మహిళా అధ్యక్షురాలు చకిలం స్వప్న, పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు రావికాంటి భాగ్యలక్ష్మి, గుండా చంద్రమౌళి, తోడుపునూరి రాకేష్, కొండూరి త్యనారాయణ, దొంతుల మనోహర్, సుర శ్రీనివాస్, పైడా శ్రీనివాస్, నలుమాచు విజయ్, పెద్ది శ్రీనివాస్, రాచామల్ల భద్రయ్య, గర్రెపల్లి శ్రీకాంత్, కేశెట్టి మహేష్, కాచం మహేష్, తోడుపునూరి హరి, అలెంకి సంతోష్, మెహెర్, అమరేందర్, కన్న సాయి, సూరజ్, రాహుల్, రామిడి శ్రీధర్, రేగురి మారుతి, పుల్లూరి అశోక్, కైలాస నవీన్, పబ్బ జ్యోతి, విశ్వనాధం పాల్గొన్నారు.




## సింగరేణి మనుగడకు ముప్పు తెచ్చే కుట్రలను తిప్పి కొట్టాలి

- సంఘటిత పోరాటాల ద్వారానే సంస్థ పరిరక్షణ
- ఐ ఎఫ్ టీ యు జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్.




**గోదావరిఖని , మార్చి 16 (ప్రజా జ్యోతి) :** సింగరేణి మనుగడకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలను తిప్పికొట్టాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్, గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఐ.కృష్ణ జే.సీతారామయ్య పిలుపునిచ్చారు. ఆదివారం గోదావరిఖని ఐఎఫ్టియు కార్యాలయంలో జి ఎల్ బి కే ఎస్, టి జి ఎల్ బి కే ఎస్ ల విలీన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరి స్తున్న విధానాలు సింగరేణి మనుగడకు గుదిబండగా మారాయని, సింగరేణి సంస్థను సమాధిచేస్తున్న చర్యలకు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు సహకరించటం దుర్మార్గమని మండిపడ్డారు. సింగరేణి పరిరక్షణ, నూతన బావుల ఏర్పాటు, ఉద్యోగ భద్రత సాధించుకునేందుకు బొగ్గుగని కార్మికులు పోరాటాలు నిర్వహించాలని కోరారు. సింగరేణి కార్మికులకు మనోధైర్యం కల్పించి ఐక్య పోరాటాల నిర్మాణానికి తమ యూనియన్ కృషి చేస్తుందని వారు తెలిపారు. సింగరేణిలో సత్తుపల్లి, కోయగూడెం, శ్రావణపల్లి, కేకే గనిల అమ్మకాలకు వ్యతిరేకంగా మూడు రోజుల సమ్మెతో పాటు అనేక ఆందోళనలలో కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా పాల్గొన్నాయని, ఏఐటీయూసీ ఐఎన్టీయూసీ సింగరేణి గుర్తింపు ఎన్నికల అనంతరం సింగరేణి గనుల అమ్మకాలకు టెండర్లలో పోటీపడాలని అధికారుల సంఘంతో కలిసి ప్రభుత్వం యాజమాన్యాలకు లేఖలు రాశాయన్నారు. ఎన్నికల కోసం ఈ కార్మిక సంఘాలు అనుసరిస్తున్న తప్పుడు విధానాలకు నిదర్శనమని వారు అన్నారు. ద్వంద ప్రమాణాలతో సింగరేణికి నష్టం చేయాలని ప్రయత్నం చేయటం కేంద్ర ప్రభుత్వానికి లొంగిపోవడమేనని, బొగ్గు బావుల అమ్మకాలకు టెండర్ల లో పాల్గొనాలనే విధానాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలన్నీ కలిసి పోరాడాలని వారు పిలుపునిచ్చారు. నాయకులు ఐ.కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సంఘం రాష్ట్ర నాయకులు ఈ.నరేష్, బి.అశోక్, ఈ.రామకృష్ణ, ఎండి జాఫర్, గౌని నాగేశ్వర రావు, కాపు కృష్ణ, జి. మల్లేశం, బయ్యు వరప్రసాద్, తాళ్లపల్లి శ్రీనివాస్, రాయమల్లు, శేఖర్, పెరుక మొండయ్య, ఎస్ ప్రసాద్, ఎం.కొమరయ్య, సాంబయ్య పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి ల దిష్టిబొమ్మల దగ్ధం

- మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.





**ముత్తారం, మార్చి,16 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బిఆర్ఎస్. ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాసర్లగడ్డ చౌరస్తాలో జగదీశ్వర్ రెడ్డి, కేటీఆర్, దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాలలో పవిత్ర దేవాలయంగా భావించి రాష్ట్ర ప్రజల కోసం వారి అవసరాల కోసం చట్టాలు తయారు చేసే పవిత్రమైన దేవాలయంగా నిండు శాసనసభలో సభ అధిపతి దళిత జాతి ముద్దుబిడ్డ గడ్డం ప్రసాద్ ని అగౌరపరిచే విధంగా మాట్లాడినటువంటి వ్యాఖ్యలను నిరసిస్తూ స్థానిక ప్రధాన చౌరస్తాలో BRS ఎమ్మెల్యే మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను, మరియు కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దె లరాజయ్య మాట్లాడుతూ దళిత బిడ్డ స్పీకర్గా మాట్లాడటానికి జీర్ణించుకోలేక కనుక అందుకే స్పీకర్ను టార్గెట్ చేశారని మొదటి నుండి BRS దళిత వ్యతిరేక పార్టీ అని చెప్పడం జరిగింది దళిత హక్కులను బడుగు బలహీన వర్గాల హక్కులను వారిని కాపాడుకోవడం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ నేతలపై, కార్యకర్తల పై

# నోరు జారితే తాట తీస్తాం...

- కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే లాగా ప్రవర్తిస్తున్నవా ?
- టీపీసీసీ పత్తి కృష్ణారెడ్డి.



**జమ్మికుంట, మార్చి 16 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ నేతలపై, కార్యకర్తల పై నోరు జారితే తాట తీస్తాం అని టిపిసిసి సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి అన్నారు.. ఆదివారం జమ్మికుంట లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కృష్ణారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఓట్లు వేయకపోతే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసి గెలుపొందిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి లేదని టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి అన్నారు.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి 3 లక్షల మంది కుక్కలకు సీఎం నాయకుడని అనడం సిగ్గుమాలిన చర్య అని ఆయన అన్నారు. 3 లక్షల కుక్కలకు సీఎం నాయకుడు అయితే కౌశిక్ రెడ్డి ని ఏమీ అనాలో ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలు టిఆర్ఎస్ ను వద్దనుకొని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి అధికారం కట్టబెట్టారని ఆయన అన్నారు. అది జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వానికి అభివృద్ధి విషయంలో సహకరించాల్సింది పోయి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను విమర్శించడమే లక్ష్యంగా సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని ప్రభుత్వాన్ని బదనాం చేయడమే లక్ష్యంగా టిఆర్ఎస్ నేతలు పనిచేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అందులో భాగంగా దళిత అసెంబ్లీ స్పీకర్ ను అగ్రవర్ణ కులానికి చెందిన ఒక మాజీ మంత్రి ఏకవచనం తో సంబోధించడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. ప్రజలు ఓట్లేసి గెలిపించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గాన్ని గాలికి వదిలేసి కేవలం కల్వకుంట్ల కుటుంబ సభ్యుల మెప్పు కొరకు నోటికి అడ్డు అదుపు లేకుండా ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని తన పద్ధతి మార్చుకోకపోతే ప్రజాక్షేత్రంలో ఉరికిస్తామని కృష్ణారెడ్డి హెచ్చరించారు. అభివృద్ధి విషయంలో ప్రభుత్వానికి సహకరించాల్సిన ప్రతిపక్షం కేవలం విమర్శలు చేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారని టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్కాములు తప్ప అభివృద్ధి లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరశురాములు బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంగిలే రామారావు, ఇల్లందకుంట మండల మహిళా అధ్యక్షురాలు కోడం రజిత – శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్లు గడ్డం దీక్షిత్, మానుపాటి సూర్య, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దిడ్డి రాము, మహిళా కాంగ్రెస్ నేతలు తోట స్వప్న, గొడుగు మానస, తిరుపతిరెడ్డి గడ్డి శ్రీను, వంగ రామకృష్ణ, శ్రీధర్ పటేల్, మద్దమల్ల రవి కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఐదో రోజుకు చేరిన రిలే దీక్షలు



**హుజురాబాద్ రూరల్, మార్చి 16 ( ప్రజా జ్యోతి ):** ఎస్సీ వర్గీకరణ అమలు జరిగే వరకు నోటిఫికేషన్ ప్రకటించరాదని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షలు ఆదివారంకు ఐదో రోజుకు చేరింది. ఆదివారం మాదిగ న్యాయవాదులు దీక్షలు చేశారు. ఈ దీక్షలను ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజులు ప్రారంభించారు. ఈ దీక్షలో న్యాయవాదులు జీడి రవితేజ, ఎర్రోళ్ల రమేష్, బత్తుల తిరుపతి, బోనగిరి శివరామకృష్ణ, మహమ్మద్ రఫీ, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ నేతల ఫ్లెక్సీల దగ్ధం



**హుజురాబాద్ రూరల్ ,మార్చి 16 (ప్రజా జ్యోతి ):** అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అమర్యాదగా మాట్లాడినందుకు నిరసిస్తూ ఆదివారం హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి ల ఫ్లెక్సీలను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతల వైఖరిని వారు ఖండించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ కుమార్, పుల్ల రాధ, సొల్లు బాబు, మిడిదొడ్డి రాజు, సందమల్ల బాబు, ఆలేటి సుశీల, ఎర్ర రమేష్, బండారి సదానందం, దుబాసి బాబు, జుపాక సంపత్, గడ్డం రాఘవేంద్ర, గంటా కిరణ్, మేకల రాజు కుమార్, సందీప్, ఉమాపతిరావు, తాళ్ళపెల్లి రమేష్, తిరుపతి, ఎండి. రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల వల్ల మానసిక ఉల్లాసం

- వి ప్రణవ్.



**హుజురాబాద్ రూరల్ , మార్చి 16 (ప్రజాజ్యోతి):** క్రీడలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, హుజురాబాద్ వేదికగా హాకీ టోర్నమెంట్ జరగడం వల్ల గ్రామీణ ప్రాంతాలలోకి కూడా హాకీ పట్ల అవగాహన పెరుగుతుందని, క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని హైస్కూల్ మైదానంలో నిర్వహించిన హాకీ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఈ టోర్నమెంట్ లో పాల్గొంటున్న క్రీడాకారులతో కరచాలనం చేసి గొప్పగా రాణించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద క్రీడాకారులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వారి ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి టోర్నమెంట్లు మరెన్నో ఉపయోగపడతాయని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## టిఆర్ఎస్ ఎమ్మెల్యేల దిష్టిబొమ్మ దగ్ధం

- మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్.



**ఇల్లందకుంట,మార్చి15( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండల కేంద్రంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ దిష్టిబొమ్మలను ఇల్లందకుంట మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు.. ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధికారం లేకుండా ఉండలేకపోతోందని, బీఆర్ఎస్ 10 సంవత్సరాల రాబందుల పాలన, వారి ప్రజా వ్యతిరేక విధానాలను త్రుంగలో తొక్కి, బీ ఆర్ ఎస్ అన్యాయాల అక్రమాల నుంచి తెలంగాణను విముక్తి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు ప్రజలు అవకాశం ఇచ్చారని అన్నారు.. అసెంబ్లీ సాక్షిగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో స్పీకర్ ని సైతం హేళన చేస్తూ, ఏకవచనంతో దూషిస్తూ, సభను, స్పీకర్ ని అవమానించారని అన్నారు..బీఆర్ఎస్ పార్టీకి అధికారం తప్ప ఇంకో లక్ష్యం లేదు, ప్రజలంటే గౌరవం లేదు, రాజ్యాంగ వ్యవస్థలంటే నమ్మకం లేదు, రాజ్యాంగ బద్ధంగా ఉన్న స్పీకర్ అంటే కనీస గౌరవం లేదు., ఈ రకంగా కేవలం అధికారం కోసం సభలో మరియు బయట ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తూ వారి పైశాచిక ఆనందాన్ని పొందే ప్రయత్నం చేస్తున్నారు. ఇకనుండి అయిన సక్రమంగా అసెంబ్లీలో నడుచుకోవాలని అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఏ ఎమ్మెల్యేను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో గూడెపు సారంగపాణి, అన్నం ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది శివకుమార్, మీస రాజయ్య, గంగారపు మహేష్, కనుమల్ల సంపత్,, మారపెల్లి ప్రశాంత్, కారింగుల రాజేందర్, దంశాని తిరుపతి, వెంకటేష్, గొడిశాల పరమేశ్వర్, మరపెల్లి రమేష్, రావుల ఎల్లయ్య, గోలి కిరణ్, పెరుమాండ్ల రవి, మారపెల్లి వేణు, గూడేలు ఓదెలు, మూడెత్తుల మల్లేష్, బొమ్మ శ్రీనివాస్, పెద్ది అభి, మూడెడ్ల రమేష్, రెడ్డి సారంగం, ఉప్పల ఐలరెడ్డి, బండి మల్లయ్య, బండి రాజశేఖర్, ఉప్పల మల్లారెడ్డి, గురుకుంట్ల స్వామి, గురుకుంట్ల రాజేందర్, కుమారస్వామి, రాజబాబు పాల్గొన్నారు.

## ఎన్నికలలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి



**హుజురాబాద్ రూరల్,మార్చి 16 ( ప్రజాజ్యోతి):** కార్మికులకు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు కొప్పుల శంకర్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ కార్మికుల వేతనాలను ఎప్పటికప్పుడు చెల్లిస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ వాగ్దానం ఇచ్చిందని, కానీ అమలకు మాత్రం నోచుకోలేదని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు దాటినప్పటికి హామీ మాత్రం అమలు జరగలేదని అన్నారు. రెండు నెలలుగా వేతనాలు అందక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే సిఐటియు పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు కొమురయ్య, ఉపాధ్యక్షులు ఆకునూరి సుధాకర్, మొగిలి, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన సమతా సైనికులు



**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 16, (ప్రజా జ్యోతి ):** భూపాలపల్లి జిల్లా గడ్డిగానిపల్లిలో ఆదివారం బౌత్ నరేష్ – లక్ష్మీప్రసన్నలకు జరిగిన వివాహ వేడుకలకు సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ దుర్గం నగేష్ ప్రమీల దంపతులు తమ సమతా సైనిక దళ్ నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన దంపతులను అక్షింతలతో ఆశీర్వదించి ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో పిల్లాపాపలతో పది కాలాలపాటు చల్లగా వర్ధిల్లుతూ ఆదర్శవంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుమాస భూమన్న, బండారి శివశంకర్, ముడిమడుగుల సురేష్, చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, పొట్టాల అశోక్ గూడూరు లవన్ కుమార్, కొండగుర్ల రామకృష్ణ, జాడి తులసీరామ్, బౌతు రాజేశ్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ అందజేత



**జమ్మికుంట, మార్చి 16 (ప్రజాజ్యోతి ):** వీణవంక మండలం వల్బపూర్ గ్రామానికి చెందిన నామిని రాజయ్య అనే వ్యక్తి అనారోగ్యానికి గురై హాస్పిటల్ లో చికిత్స చేపించుకునే ఆర్థిక స్థోమత లేక ఇంటిదగ్గరే ఆక్సిజన్ పెట్టడం కోసం 20వేల రూ. "ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ " అవసరం ఉండగా ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ను సంప్రదించగా ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో 20వేల రూపాయల ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ ను అందించారు.. నామిని రాజయ్య కుటుంబం సభ్యులు నరహరి ఐఏఎస్ అధికారి కి ధన్యవాదాలు తెలియజేశారు.గత ఎనిమిది సంవత్సరాలుగా ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ వరంగల్ జిల్లాలో విద్యా వైద్యం, ఉపాధి కార్యక్రమాలను చేస్తున్నామని మధ్యప్రదేశ్ రాష్ట్రంలో వుండి జన్మభూమి పై మమకారంతో సేవ చేయడం గొప్ప సంకల్పం అభినందనీయం అన్నారు..ఈ కార్యక్రమంలో నామని విజెందర్ నామని రమేష్ పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు








**జగిత్యాల టౌన్, మార్చి16, ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మహిళా సోదరీమణులు అన్నిరంగాల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలనీ, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళా సోదరీమణులకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణంను కల్పించడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందంటే అది కేవలం సోనియా గాంధీ వల్లనే అని ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంఘాలకు రుణాలను ఇచ్చి బస్సులను కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

## ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి తీరుపై కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం

- **మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను దహనం చేసిన నాయకులు.**

**చిగురుమామిడి మార్చి 16(ప్రజా జ్యోతి ):** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రులు జగదీశ్వర్ రెడ్డి, కేటీఆర్ ల తీరు పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు,హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను ఆదివారం దహనం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ దళితుడు అయినందునే ఉన్నతవర్గాల ఎమ్మెల్యేలు అతని పోడియంపై విరుచుకుపడి అగౌరవపర్చడం సరికాదన్నారు.దీన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులం,తెలంగాణ ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.సభా మర్యాదలు పాటించకుండా స్పీకర్ ను, ఎమ్మెల్యేలను అనుచితంగా మాట్లాడడం సరికాదన్నారు. వెంటనే జగదీశ్వర్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



నాయకులు చిట్టుమల రవీందర్,యువ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిన వేణుగోపాల్,వంగర మల్లేశం,పూల లచ్చిరెడ్డి,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహ్మద్ షాబుద్దీన్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అందె మేకల పరశురాములు,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,శ్రీమూర్తి రమేష్,ఎనగందుల లక్ష్మణ్,జెల్ల రమేష్,శ్రీమూర్తి శ్రీనివాస్,కక్కెర్ల వెంకటేశ్వర్లు,బొమ్మగాని వెంకటేశం,గాదేపాక సునీల్,ఏంద్ర అనిల్,పీచు మల్లారెడ్డి,వడియాల సుధాకర్ రెడ్డి,రెడ్డి యాదగిరి ఉన్నారు.

## పార్టీలకు అతీతంగా ప్రజావాణి కి తరలిరండి

- **రైతులు ఐక్య పోరాటాలకు సిద్ధంకండి**
- **గొప్పలు చెప్పే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెపుదాం**
- **మాజీ సర్పంచ్ నాగరాజు.**



**మల్లాపూర్ మార్చ్ 16,ప్రజాజ్యోతి:** రుణమాఫీ కాని రైతులందరూ రాజకీయ పార్టీలకతీతంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని మొగిలిపేట మాజీ సర్పంచ్ వనతడుపుల నాగరాజు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో రుణమాఫీ కానీ రైతులతో మొగిలిపేట మాజీ సర్పంచ్ వనతడుపుల నాగరాజు ఆధ్వర్యంలో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ.. అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటుందే తప్ప ఇప్పటివరకు 50 శాతం రైతులకు రుణమాఫీ పూర్తి కాలేదని అన్నారు.రుణమాఫీ కానీ రైతుల నుండి వివరాలు సేకరించారు.సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో రుణమాఫీ కానీ రైతులందరూ కలిసి కలెక్టర్ కు దరఖాస్తు చేసుకుని ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని అన్నారు.రుణమాఫీ కానీ రైతులు ఎక్కడికక్కడ కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ దూలూరు సుధాకర్ రెడ్డి, నాయకులు దండవేని వెంకటరెడ్డి, రైతులు కొమిరి బాజాయ్య, సామ శ్రీనివాస్ రెడ్డి, ఎర్రంశెట్టి గంగారెడ్డి, మద్దేల శ్రీనివాస్, రెండ్ల సాయన్న, గాండ్ల బక్కన్న తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో నారసింహుని దక్షిణ దిగ్యాత్ర





- పోలీస్ స్టేషన్‌లో నరసింహునికి పూజలు.



**ధర్మపురి (మార్చి 16) ప్రజా జ్యోతి:** జగిత్యాల జిల్లా ధర్మపురి పుణ్యక్షేత్రం లో స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి దక్షిణ దిగ్యాత్రను ఆదివారం సాయంత్రం పోలీస్ లు, ఆలయ కమిటీ చేర్మెన్, సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా దక్షిణము దిక్కు స్వామి విహారయాత్రకు బయలు దేరాగా ధర్మపురిలో నృసింహుని దక్షిణ దిగ్యాత్ర ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా దక్షిణంవైపు స్వామివారు విహారయాత్రకు బయలుదేరే కార్యక్రమాన్ని దక్షిణ దిగ్యాత్రగా ఉత్సవమూర్తులను సేవలపై ఉంచి డీ జె సౌండ్ లతో మంగళ వాయిద్యాలతో దక్షిణ దిశలో గల పోలీస్టేషన్‌కు తీసుకువచ్చి పోలీసు అధికారులు వారి కుటుంబ సభ్యులు, పట్టణ మహిళలతో కలిసి మంగళ హారతులతో స్వాగతం పలికినారు. డీస్పీ రవి చందర్, ధర్మపురి సీఐ రాం నర్సింహా రెడ్డి, సర్కిల్ యస్ ఐ లు ఉదయ్ కుమార్, శ్రీధర్ రెడ్డి, ఉమా సాగర్, సతీష్ కుమార్, పోలీస్ సిబ్బంది స్వామి వారల సేవలను తమ బుజాలపై ఎత్తి కొని ఆలయం నుండి పుర విధుల గుండా పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి ప్రత్యేకంగా వేదిక ను ఏర్పాటు చేసి వేదిక ఆసిన్నులు గవించినారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక పూజలు నిర వ్రహించారు. ఈ కార వ్యక్రమ ంలో ఆలయ చేర్మెన్ జక్కు రవీందర్, కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు, వారి కుటుంబ సభ్యులు, పట్టణ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## ఆనందోత్సావాల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- సంబరాలలో పూర్వ విద్యార్థులు
- చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చెసుకుంటు ఆనందంలో పూర్వ విద్యార్థిని విద్యార్థులు.



**జగిత్యాల టౌన్, మార్చి 16, ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణం లోని గీత విద్యాలయం లో పదవ తరగతి వరకు ఒకే చోట విద్యనభ్యసించిన వారంతా దాదాపు 19 ఏళ్ల అనంతరం ఒకే చోట కలిసి ఒకరి యోగక్షేమాలు ఒకరు అడిగి తెలుసుకున్నారు. 19 సంవస్త్రాల తరువాత కలిసిన సందర్భంలో పూర్వ విద్యార్థులు ఆనందంలో మునిగిపోయారు తరువాత ఒకరి కి ఒకరి యోగ క్షేమలు తెలుసుకొని సంబరాలు చేసుకున్నారు ఈ సమ్మేళనంలో రాని విద్యార్థులతో వీడియో కాల్స్ లలో మాట్లాడుతూ సంతోష పడ్డారు. జగిత్యాల గీతా విద్యాలయం ఉన్నత పాఠశాల లో 2005 – 2006 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం స్కూల్ లో నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆద్యంతం అలరించింది. టీచర్లను విద్యార్థులు సంప్రదాయబద్ధంగా మేళా తాళాల, వాయిద్యాల తో డప్పుల చప్పుళ్లతో పుష్పగుచ్చాల ద్వారా సమ్మేళన వేదిక పైకి గౌరవంగా ఆహ్వానించారు. తరువాత వారి యెక్క వివరాలను తెలుపుకుంటు కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నారు విద్యార్థులంతా నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆనంద పరవశంతో గడిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ జ్ఞాపకాలు ఎప్పుడూ మధురస్మృతులే అన్నారు. నాడు మాకు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో నేడు వివిధ రంగాలలో స్థిరపడ్డామని అన్నారు. మాకు విద్య బుద్ధులు నేర్పిన గురువులు ఆ కాలంలో మాకు బెత్తం తో బుద్ధులు నేర్పరని ఆ రోజుల్లో ఆ చదువే బాగుండేది అని గుర్తు చేసుకున్నారు నేడు బెత్తాన్ని పక్కకు పెట్టి బట్టి పట్టి చదువుతున్నారు అని ఈ సందర్భంగా అన్నారు నాటి చదువులే బాగున్నాయి గురువు మరియు బెత్తమే మమ్ములను ఈ రోజు ఉన్నత స్థానంలో నిలిపాయి అని విద్యార్థులు అన్నారు అనంతరం విద్యా నేర్పిన గురువుల్ని శాలువలతో, మేమెంటో లతో ఘనంగా సన్మానించారు. ఆచార్యులు మాట్లాడుతూ నాడు మా దగ్గర విద్యనభ్యసించి వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడడం గర్వంగా భావిస్తున్నామని టీచర్లు అన్నారు. కార్యక్రమంలో టీచర్లు వెంకన్న, సుదర్శన్, అశోక్ రావు, సత్యం, శ్రీనివాస్ పూర్వ విద్యార్థులు దినాకర్ శ్రావణ్ జీవన్, నవీన్ నాగరాజు, ఉషారాణి సారిక పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల టౌన్, మార్చి 16, ప్రజాజ్యోతి:** జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 102 లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 28 లక్షల 25 వేల రూపాయల విలువగల చెక్కులను మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగ భూషణం, గోలి శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ దామోదర్ రావు, నాయకులు నారాయణరెడ్డి, మనోహర్ రెడ్డి, నారపాక రమేష్, చెరుకు జాన్ , గోడిసెల గంగాధర్, సొల్లు సురేందర్, పాక్స్ చైర్మన్ నరసింహారెడ్డి, దుమల రాజకుమార్ , చెట్పల్లి సుధాకర్, ఆయా మండలాల , పట్టణ నాయకులు, మాజీ కౌన్సిలర్ లు, సర్పంచులు, ఎంపీటీసీ లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలసిన అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇమ్మడి శ్రీనివాస్



**ధర్మపురి రూరల్ (మార్చ్16) ప్రజా జ్యోతి:** ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ కి ఇటీవల అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లిడర్ గా నియామకం అయినా ఇమ్మడి శ్రీనివాస్ ఏ జి పి గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను వారి క్యాంప్ కార్యాలయంలో సహచర న్యాయవాదులు, మిత్రులు, శ్రేయోభిలాషులతో కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలయజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ నూతన ఏ జి పి ని అభినందించారు.

## ముస్లింలకు వరాల మాసం రంజాన్

- కుల మతాలు భేదాలు లేకుండా హిందూ సోదరులు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు
- గంగా జమునా తెహజీబ్ ని చాటిన మిత్రులు.







**కోరుట్ల, మార్చి 16 ప్రజజ్యోతి ప్రతినిధి:** కోరుట్ల పట్టణంలో కల్లూరు రోడ్డు లోని మిత్రులు శ్రీధర్, జితేష్, జి.మహేష్, రవి, సతీష్, అంబరీష్, మహేష్, శ్యామ్ ల మిత్ర బృందం రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం మిత్రులకు రోజా స్వీకరించిన వారికీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. దీనికి హజరైన మిత్రులైన ధర్మారం తహసీల్దార్ వకీల్, వ్యాపారవేత్త అజరుద్దీన్ లు పాల్గొన్నారు . ఈసందర్భంగా వీరు ఇరువురు మాట్లాడుతూ జీవితాన్ని, జీవిత గమనాన్ని పవిత్రంగా మార్చి మనసుకు ప్రశాంతతను ఇచ్చేదే రంజాన్ మాసం. మనసులోనే స్వర్గం అనుభూతిని కలిగించేది ఈ నెల అందుకే ఈ నెలలో అల్లా మానవత్వం, పవిత్రతతో బతకాలి. కఠినమైన ఉపవాస దీక్షలు పాటించి పేదల ఆకలి బాధలు తెలుసుకునేలా చేసి పేదలకు జకాత్ సహాయం చేసేలా ప్రొత్సహించేది ఈ పవిత్ర మాసం, అంతే కాదు ప్రార్థనలు, దాన ధర్మాలు చేస్తూ ఆధ్యాత్మికతతో జీవించాలి అని చాటును ఈ మాసం అని మాట్లాడారు ఈ కార్యక్రమంలో మహమూద్, అబ్దుల్ రవుఫ్, యూనుస్, ఆసిఫ్, తలహా కోరుట్ల ప్రజా జ్యోతి రిపోర్టర్ సుజాయిత్ అలీ, వాసిద్, సోహెల్, ఖలీద్ పాల్గొన్నారు